RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 129 | బుధవారం 16 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

అగా ఖాన్ ఫౌండేషన్‌పై
అత్యంత గౌరవం

అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(మంగళవారం) తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. 'మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం. అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది' అని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారు.



- 'మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అత్యంత కీలక పాత్ర
- అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది
- మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం
- మూసీ నదిని నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతాం
- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్
- 100కు పైగా దేశాల ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరవుతారన్నారు
- ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీ
- ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌తో సీఎం రేవంత్ భేటీ.. మూసీపై కీలక చర్చలు

డొనాల్డ్ ట్రంప్ మా గ్యారెంటీ స్కీమ్స్‌ను కాపీ
కొడుతున్నారు: డీకే శివకుమార్..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ పొందాయని సీఎం పేర్కొన్నారు. ఇప్పుడు ట్రంప్ కూడా కాంగ్రెస్ హామీలనే కాపీ కొడుతున్నారని అన్నారు. తమ ప్రభుత్వ సంక్షేమ పథకాలు 'బ్లాక్‌బస్టర్' అయ్యాయని శివకుమార్ వ్యాఖ్యానించారు .బెంగళూరులో ఇవాళ (మంగళవారం) డీకే శివకుమార్ మాట్లాడుతూ.. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలతో ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని అన్నారు. 2

పిల్లలపై లైంగిక వేధింపుల కేసులు..
పోలీసులకు సమాచారం ఇవ్వనున్న మెటా..

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పిల్లల భద్రతపై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచుతున్న నేపథ్యంలో మెటా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో పిల్లలపై లైంగిక వేధింపులు, భద్రతకు సంబంధించిన కేసులను సంబంధిత దర్యాప్తు సంస్థలకు నివేదించేందుకు మెటా అంగీకరించింది. ప్రభుత్వ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. పిల్లల ఆన్‌లైన్ భద్రత అనేది భారత్‌లో పనిచేస్తున్న ప్రతి సోషల్ మీడియా సంస్థకు తప్పనిసరి అని, రాజీపడలేని అంశమని అని కేంద్రం స్పష్టం చేసింది. తాజాగా మెటా తీసుకున్న నిర్ణయం పిల్లలకు సోషల్ మీడియాను మరింత సురక్షితంగా మార్చే దిశలో తొలి అడుగు మాత్రమేనని ప్రభుత్వం పేర్కొంది. ఇంకా చాలా చర్యలు తీసుకోవాల్సి ఉందని తెలిపింది. ఇకపై మెటా తమ ప్లాట్‌ఫామ్‌లలో పిల్లలపై లైంగిక దాడికి సంబంధించిన కంటెంట్ లేదా కార్యకలాపాలను గుర్తించినప్పుడు అధికారులకు సమాచారం అందించనుంది. 2

2

నేను అక్కడికక్కడే చనిపోయి ఉండేదాన్ని: నిందితుడికి
గురుగ్రామ్ బైకర్ సియా కౌంటర్

హర్యానాలోని గురుగ్రామ్‌లో మహిళా బైకర్‌ను కారు ఢీకొట్టిన ఘటనపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. తాజాగా ఈ ఘటనలో బాధితురాలైన బైకర్ సియా.. నిందితుడు కల్యాణ్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. 'మీకు నా మీద జాలి ఉంటే.. ఎందుకు ఆపలేదు? నేను అక్కడికక్కడే చనిపోయి ఉండేదాన్ని' అని పేర్కొన్నారు..

మాట తప్పడం, మడమ
తిప్పడమే సీఎం రేవంత్ రెడ్డి ట్రేడ్ మార్క్: కవిత

2

ప్రభుత్వ ఉద్యోగులంటే మీ బానిసలు కాదని గుర్తు పెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సెప్టెంబర్18వ తేదీలోగా వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆమె అల్టిమేటం ఇచ్చారు. సీఎం స్పందించకుంటే హైదరాబాద్ దిగ్బంధానికి సిద్ధం కావాలని ఉద్యోగ సంఘాలకు ఆమె పిలుపునిచ్చారు.

2

శాంత శ్రీరామ్
కన్‌స్ట్రక్షన్ కేసు.. సుప్రీంలో తెలంగాణ ప్రభుత్వానికి షాక్

శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై సుప్రీంకోర్టులో ఈరోజు (మంగళవారం) విచారణ జరిగింది.

అసైన్డ్ భూములపై రేవంత్
ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి

2

తెలంగాణలో 22ఏ నిషేధిత భూముల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు (దీజ్రీ వీ ఘుస్త్రప్ట్రబఋఖఅఋఖఅ ఘశీ) వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో 22ఏపై చర్చ జరుగుతుందని ప్రజలు భావించారని.. కానీ అలా ఎందుకు జరగలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రఘునందన్ రావు మాట్లాడారు.

2

వెయ్యి రోజుల పాలనపై
సమాధానం చెప్పలేక మాపై దాడులు చేస్తారా?: రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం

వెయ్యి రోజుల తర్వాత తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తమపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ దాడులకు తెగబడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలను కూడా లెక్క చేయకుండా పోరాడిన నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ ఇంటిపైన దాడి చేస్తారా.? అని ఆగ్రహించారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. ఆ తర్వాత ఈ దాడిని ఆపాలని పోలీస్ స్టేషన్‌కు వెళ్తే తమపై కూడా దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు.

అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం

‘మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అత్యంత కీలక పాత్ర

అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది

మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం

మూసీ నదిని నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతాం

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

100కు పైగా దేశాల ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరవుతారన్నారు

ఎయిర్‌పోర్ట్‌కు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీ

ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌తో సీఎం రేవంత్ భేటీ.. మూసీపై కీలక చర్చలు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(మంగళవారం) తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ‘మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం. అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది’ అని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని సీఎం అన్నారు. ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నామని చెప్పారు. మూసీ నదిని నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతామని వెల్లడించారు. తప్పకుండా గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 100కు పైగా దేశాల ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరవుతారన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని.. నెట్-జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ ఉండబోతుందని అన్నారు. ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామన్నారు. సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ లాంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

డొనాల్డ్ ట్రంప్ మా గ్యారెంటీ స్కీమ్స్‌ను కాపీ కొడుతున్నారు: డీకే శివకుమార్..

బెంగళూరు:

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ పొందాయని సీఎం పేర్కొన్నారు. ఇప్పుడు ట్రంప్ కూడా కాంగ్రెస్ హామీలనే కాపీ కొడుతున్నారని అన్నారు. తమ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ‘బ్లాక్‌బస్టర్’ అయ్యాయని శివకుమార్ వ్యాఖ్యానించారు.బెంగళూరులో ఇవాళ (మంగళవారం) డీకే శివకుమార్ మాట్లాడుతూ.. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలతో ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని అన్నారు. ఇదే సమయంలో అమెరికా రాజకీయాల్లో ట్రంప్ తాజాగా చేసిన ఓ హామీని ఆయన ప్రస్తావించారు. నవంబర్‌లో జరిగే మిడ్‌టర్మ్ ఎన్నికల్లో రిపబ్లికన్లు ప్రతినిధుల సభ, సెనెట్‌పై ఆధిపత్యాన్ని కొనసాగిస్తే.. ప్రతి వయోజన అమెరికన్‌కు 5,000 డాలర్ల చొప్పున ‘డివిడెండ్’ అందిస్తామని ట్రంప్ ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. దీంతో కాంగ్రెస్ హామీలను ఆయన కాపీ కొడుతున్నారని శివకుమార్ చెప్పుకొచ్చారు.కాగా, ఐర్లాండ్‌లో గత ఆదివారం ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రిపబ్లికన్లు గెలిస్తే ప్రతి వయోజనుడికి 5,000 డాలర్లు ఇవ్వడం సాధ్యమేనని చెప్పారు. అమెరికా ప్రభుత్వం భారీ మొత్తంలో ఆదాయం సమీకరిస్తోందని, అందువల్ల ఈ డబ్బు చెల్లింపు పెద్ద సమస్య కాదని అన్నారు. గతంలో డల్లాస్‌లో జరిగిన రిపబ్లికన్ పార్టీ సమావేశంలో ట్రంప్ తొలిసారి ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాలోకి భారీగా ఆదాయం వస్తోందని, దీంతో ప్రజలకు 5,000 డాలర్లు చెల్లించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ డీకే శివకుమార్ పైవిధంగా స్పందించారు.

పిల్లలపై లైంగిక వేధింపుల కేసులు.. పోలీసులకు సమాచారం ఇవ్వనున్న మెటా..

ఇంటర్నెట్ డెస్క్:

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పిల్లల భద్రతపై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచుతున్న నేపథ్యంలో మెటా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో పిల్లలపై లైంగిక వేధింపులు, భద్రతకు సంబంధించిన కేసులను సంబంధిత దర్యాప్తు సంస్థలకు నివేదించేందుకు మెటా అంగీకరించింది. ప్రభుత్వ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. పిల్లల ఆన్‌లైన్ భద్రత అనేది భారత్‌లో పనిచేస్తున్న ప్రతి సోషల్ మీడియా సంస్థకు తప్పనిసరి అని, రాజీపడలేని అంశమని అని కేంద్రం స్పష్టం చేసింది. తాజాగా మెటా తీసుకున్న నిర్ణయం పిల్లలకు సోషల్ మీడియాను మరింత సురక్షితంగా మార్చే దిశలో తొలి అడుగు మాత్రమేనని ప్రభుత్వం పేర్కొంది. ఇంకా చాలా చర్యలు తీసుకోవాల్సి ఉందని తెలిపింది. ఇకపై మెటా తమ ప్లాట్‌ఫామ్‌లలో పిల్లలపై లైంగిక దాడికి సంబంధించిన కంటెంట్ లేదా కార్యకలాపాలను గుర్తించినప్పుడు అధికారులకు సమాచారం అందించనుంది. వీడియోలు లేదా ఫొటోలు అప్‌లోడ్ అవుతున్న సమయంలోనే అనుమానాస్పద కంటెంట్‌ను గుర్తించేందుకు ఇమేజ్-మ్యాచింగ్ టెక్నాలజీ, ఏఐ, మెషిన్ లెర్నింగ్ వంటి విధానాలను మెటా ఉపయోగిస్తోంది. పిల్లలకు సంబంధించిన లైంగిక దాడి కంటెంట్ విషయంలో కేంద్రం ఇటీవల మరింత కఠినంగా వ్యవహరిస్తోంది సోషల్ మీడియా సంస్థలు కేవలం ఫిర్యాదు వచ్చిన తర్వాత స్పందించడం కాకుండా, హానికరమైన కంటెంట్‌ను ముందుగానే గుర్తించి తొలగించే వ్యవస్థలను బలోపేతం చేయాలని ప్రభుత్వం కోరుతోంది. ఇటీవల మెటాపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ (చీఎ=జ) కూడా సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలకు నోటీసులు జారీ చేసింది.

నేను అక్కడికక్కడే చనిపోయి ఉండేదాన్ని: నిందితుడికి గురుగ్రామ్ బైకర్ సియా కౌంటర్

ఇంటర్నెట్ డెస్క్:

హర్యానాలోని గురుగ్రామ్‌లో మహిళా బైకర్‌ను కారు ఢీకొట్టిన ఘటనపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. తాజాగా ఈ ఘటనలో బాధితురాలైన బైకర్ సియా.. నిందితుడు కల్యాణ్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ‘మీకు నా మీద జాలి ఉంటే.. ఎందుకు ఆపలేదు? నేను అక్కడికక్కడే చనిపోయి ఉండేదాన్ని’ అని పేర్కొన్నారు..ఘటన గురించి కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. బైక్ నడుపుతున్నది మహిళో, పురుషుడో తనకు తెలియలేదని, సియా పట్ల బాధ కలిగిందని కల్యాణ్ పేర్కొన్నారు. బైకర్లు పదేపదే వేగం పెంచుతూ, తగ్గిస్తూ తనను రెచ్చగొట్టారని అన్నారు. ఉద్దేశపూర్వకంగా ఆ బైక్‌ను ఢీకొట్టలేదని చెప్పారు. అలాగే యాక్సిడెంట్ తర్వాత బైకర్ల గుంపు తనను, తన కుటుంబాన్ని కొట్టే ప్రమాదం ఉందనే భయంతో అక్కడి నుంచి వెళ్లిపోయానని తెలిపారు. కల్యాణ్ వ్యాఖ్యలపై తాజాగా సియా స్పందించారు. ‘నేను మహిళనని తెలియదనడం అవాస్తవం. కారు నాకు దగ్గరగా వచ్చినప్పుడు నా జుట్టు వారికి కనిపించింది. నన్ను ఆపాలని సైగలు చేశారు. అలాంటప్పుడు బైక్‌పై ఉన్నది మహిళ అని తెలియదని చెప్పడం నమ్మశక్యంగా లేదు. మేం వాళ్లను రెచ్చగొట్టలేదు. మీరు నిజంగా నా గురించి ఆందోళన చెందితే.. ప్రమాదం జరిగిన వెంటనే ఎందుకు ఆపలేదు. నేను అక్కడికక్కడే చనిపోయి ఉండేదాన్ని’ అని సియా పేర్కొన్నారు.

శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసు.. సుప్రీంలో తెలంగాణ ప్రభుత్వానికి షాక్

ఢిల్లీ,

శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై సుప్రీంకోర్టులో ఈరోజు (మంగళవారం) విచారణ జరిగింది. ఈ కన్‌స్ట్రక్షన్‌కి వ్యతిరేకంగా తెలంగాణ సర్కార్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రాష్ట్ర హైకోర్టు తీర్పును సకాలంలో సవాలు చేయలేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. తగిన సమయంలో కౌంటర్ దాఖలు చేయకపోవడంతో విచారణకు తీసుకోలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం డిస్మిస్ చేసింది. గతంలో ఇదే కేసులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

మాట తప్పడం, మడమ తిప్పడమే సీఎం రేవంత్ రెడ్డి ట్రేడ్ మార్క్: కవిత

హైదరాబాద్,

ప్రభుత్వ ఉద్యోగులంటే మీ బానిసలు కాదని గుర్తు పెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సెప్టెంబర్18వ తేదీలోగా వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆమె అల్టిమేటం ఇచ్చారు. సీఎం స్పందించకుంటే హైదరాబాద్ దిగ్బంధానికి సిద్ధం కావాలని ఉద్యోగ సంఘాలకు ఆమె పిలుపునిచ్చారు. మీ పోరాటానికి టీఆర్ఎస్ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై టీఆర్ఎస్ ఏర్పాటు చేసిన సదస్సులో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. మాట తప్పడం, మడమ తిప్పడమే సీఎం రేవంత్ రెడ్డి ట్రేడ్ మార్క్ అని ఎద్దేవా చేశారు. తమ సమస్యలు తీర్చాలని అడిగితే ఉద్యోగులు, ఉపాధ్యాయులను బెదిరిస్తున్నరంటూ సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.తెలంగాణ ఉద్యమం సమయంలో ఉపాధ్యాయులంతా కూడా ఉద్యోగం కన్నా ఉద్యమమే ముఖ్యమని పోరాటం చేశారని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైన ప్రజలకు మెరుగైన పారదర్శకమైన పాలన అందించాలంటే ఉద్యోగుల సహకారం అవసరమని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం ప్రభుత్వ ఉద్యోగులను చిన్నచూపు చూస్తూ వారిని నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరుతో గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ ఒక్క పథకం కూడా సరిగా అమలు కావటం లేదని తెలిపారు.ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తుండటం కారణంగానే పరిపాలన సజావుగా సాగటం లేదని టీఆర్ఎస్ చీఫ్ వివరించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులను అభివృద్ధిలో డెవలపర్స్‌గా చూస్తామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను సంతోష పెట్టేలా, వారిని గౌరవించేలా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. తెలంగాణ జాగృతి గత 20 ఏళ్లుగా ఏ కార్యక్రమం చేసిన సరే దాన్ని ముందుండి నడిపిందే ప్రభుత్వ ఉపాధ్యాయులేనని తాను గర్వంగా చెబుతానని పేర్కొన్నారు. 2023 ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అన్ని చేస్తామని మాటిచ్చారని గుర్తు చేశారు.కానీ ఇప్పుడు వారిని పట్టించుకోకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ఉపాధ్యాయుడు, ప్రభుత్వ ఉద్యోగి సంతోషంగా లేరన్నారు. రాష్ట్రంలో 5 లక్షలకు పైగా మాత్రమే పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగులు ఉంటే.. మరో 5 లక్షల మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని వివరించారు. రిటైర్ అయిన ఉద్యోగులు 2 లక్షల వరకు ఉన్నారని గణాంకాలతో సహా కల్వకుంట్ల కవిత తెలిపారు. వారందరికీ భరోసా ఇచ్చేందుకే ఈ మీటింగ్ పెట్టుకున్నామని ఆమె చెప్పారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ ఉచితంగా విద్య, వైద్యం అందాలనే ఉన్నత లక్ష్యాన్ని టీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని కవిత స్పష్టం చేశారు. కానీ ఈ కాంగ్రెస్ సర్కార్ ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.మన రాష్ట్రంలో దాదాపు 6 వందల మండలాలుంటే 8 మంది మాత్రమే పర్మినెంట్ ఎంఈఓలు ఉన్నారని గుర్తు చేశారు. దీంతో ప్రభుత్వ విద్యపై మానిటరింగ్ అనేదే లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. హెడ్ మాస్టర్లను, సీనియార్ టీచర్లనే ఎంఈఓలుగా పెడుతున్నారంటూ రేవంత్ ప్రభుత్వ వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. విద్యార్థులకు ఫేషియల్ రికగ్నేషన్ అంటూ రిపోర్ట్‌లు అంటూ టీచర్లు పాఠాలు చెప్పకుండా చేస్తున్నారని చెప్పారు. ఇక ఒకే టీచర్ ఉన్న స్కూళ్లలో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. టీచర్లకు సీనియారిటీని బట్టి ఇవ్వాల్సిన ప్రమోషన్లు కూడా ఇవ్వటం లేదన్నారు.

అసైన్డ్ భూములపై రేవంత్ ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి: ఎంపీ రఘునందన్ రావు

ఢిల్లీ,

తెలంగాణలో 22ఏ నిషేధిత భూముల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో 22ఏపై చర్చ జరుగుతుందని ప్రజలు భావించారని.. కానీ అలా ఎందుకు జరగలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో మీడియాతో రఘునందన్ రావు మాట్లాడారు. గుడులు, బడులు, దేవస్థానాల భూములు, ప్రభుత్వ భూములు రిజిస్టర్ చేయొద్దని 22 ఏ చట్టం తీసుకువచ్చారని ప్రస్తావించారు. 22ఏపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రిపేర్ కాకుండా అసెంబ్లీకి వచ్చారని విమర్శించారు. 22ఏ గురించి ఎవరు మాట్లాడినా అందరినీ ఒకే గాడిన కట్టడం సరికాదని అన్నారు. తన పార్లమెంట్ పరిధిలోని సింఫనీ హోంలో రిజిస్ట్రేషన్ల సమస్య ఉండటంతో మాట్లాడానని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు మాట్లాడారని బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోయారనీ ఎలా మాట్లాడారని నిలదీశారు.22ఏలో ఉన్నా 47440 ఎకరాలు ఎక్కడ, ఏ ఊరిలో తొలగించారో మంత్రి పొంగులేటి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో 22 ఏ లో చేర్చిన భూమి తొలగించామంటున్న కాంగ్రెస్ 22 ఏ లో చేర్చిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 22 ఏ లో కోటి ఎకరాలకు పైగా భూమి ఉందని.. ఇంత భూమి ఎలా చేర్చారు.. ఎలా తొలగిస్తారో పొంగులేటి సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. పేదలకు అన్యాయం చేసిన అధికారులపై, కలెక్టర్లపై చర్యలు తీసుకున్నారా లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 22 ఏ లో ఉన్న కోటి రెండులక్షల ఎకరాల భూమి ఎప్పటి వరకు తొలగిస్తారో చెప్పాలని పట్టుబట్టారు. తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కమిటి వేసి 22 ఏ భూముల సమస్యను పరిష్కరించాలని కోరారు.

వెయ్యి రోజుల పాలనపై సమాధానం చెప్పలేక మాపై దాడులు చేస్తారా?.. రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం

ఢిల్లీ,

వెయ్యి రోజుల తర్వాత తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తమపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ దాడులకు తెగబడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖ=) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలను కూడా లెక్క చేయకుండా పోరాడిన నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ ఇంటిపైన దాడి చేస్తారా.? అని ఆగ్రహించారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. ఆ తర్వాత ఈ దాడిని ఆపాలని పోలీస్ స్టేషన్‌కు వెళ్తే తమపై కూడా దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. నిన్న మళ్లీ సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లోపల తన పీఆర్వో, పీఏలపై 15 మందితో దాడికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించిందని విమర్శించారు.

ఆ దాడికి ప్రయత్నించింది గుండాలా?, పోలీసులా?..

నిన్న పోలీస్ స్టేషన్‌లో దాడికి ప్రయత్నించింది గుండాలా?, పోలీసులా?, మఫ్టీలో వచ్చి దాడి చేసిన వారు ఎవరో తేలాలి? అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

తెలంగాణ రాజకీయ చరిత్రలో సరికొత్త రికార్డు

మైనంపల్లి రోహిత్ అన్న చరిత్ర సృష్టించారు
కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నీలం సంజీవ రెడ్డి గారి తర్వాత అత్యంత పిన్న వయసులో ఎమ్మెల్యేగా

ఎన్నికైన నేత మైనంపల్లి రోహిత్ అన్న!
ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో అత్యంత పిన్న వయస్సుడైన ఎమ్మెల్యే కూడా మైనంపల్లి రోహిత్ అన్ననే!
అంతేకాదు తెలంగాణ అసెంబ్లీ చరిత్ర మొత్తంలోనే అత్యంత పిన్న వయసులో ఎమ్మెల్యేగా నిలిచి మైనంపల్లి రోహిత్ అన్న సరికొత్త చరిత్ర సృష్టించారు
ఇది కేవలం విజయం కాదు... చరిత్రలో నిలిచిపోయే రికార్డు
మైనంపల్లి రోహిత్ అన్న యువ శక్తి యువ నాయకత్వం... చరిత్ర సృష్టించిన యువ ఎమ్మెల్యే!
తెలంగాణ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే పేరు --- మైనంపల్లి రోహిత్ అన్న

టీపీసీసీ అధ్యక్షునిగా పదవి బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈరోజు తెలంగాణ ప్రదేశ్ గాంధీ భవన్లో శాసనమండలి సభ్యులు మరియు టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి స్వర్ణ గారు మరియు సహచర మహిళా నాయకురాళ్లతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి లక్ష్యంగా మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్న తీరు అభినందనీయం. మీరు ఇంకా మరెన్నో పదవి బాధ్యతలు నిర్వహించాలని మనసారా కోరుకుంటున్నాను..

మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

రైతు నేస్తం 107వ ఎపిసోడ్‌లో ప్రకృతి వ్యవసాయ కిట్ల పంపిణీ

హైదరాబాద్, సెప్టెంబర్ 15:

రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రైతు నేస్తం" వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం 107వ ఎపిసోడ్ మంగళవారం ప్రసారమైంది. ఈ ఎపిసోడ్‌లో భాగంగా జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్) పథకం కింద రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ & వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కె. సురేంద్రమోహన్, ఐఏఎస్ పంపిణీ చేశారు.కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి, ఐఏఎస్ పరిచయ వ్యాఖ్యలతో ప్రారంభించారు. అనంతరం,రాజీవాఖ మరియు వ్యవసాయ శాఖకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు.

ఎల్‌నినో ప్రభావం అంశంపై ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డా. శ్రావణి, భూగర్భ జల శాఖ సంయుక్త సంచాలకులు, నీటిపారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ రమేష్ తదితరులు వర్షపాతం పరిస్థితి, భూగర్భ జలమట్టాలు, నీటిపారుదల ప్రాజెక్టుల స్థితిగతులపై వివరించారు. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం రాజారాం తండాకు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు శ్రీ ప్రకాష్ నాయక్ తన విజయగాథను రైతులతో పంచుకున్నారు. ఏడు రకాల వరి సన్న వంగడాల ప్రాముఖ్యతపై రాజీవాఖ వరి పరిశోధనా విభాగం ప్రధాన శాస్త్రవేత్త, డైరెక్టర్ డా. వై. చంద్రమోహన్ రైతులకు వివరించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ మరియు వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్, ఐఏఎస్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సేంద్రియ పద్ధతుల ద్వారా పండించిన పంటలకు మార్కెట్లో అత్యధిక డిమాండ్ ఉందని, ఆరోగ్య స్పృహతో వినియోగదారులు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులనే ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు శ్రీ ప్రకాష్ నాయక్‌తో స్వయంగా సంభాషించి, ఆయన అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవాలని, ఆ స్ఫూర్తితో మరింతమంది రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతులకు జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కిట్లను అందజేశారు.పండించిన పంటను రైతులు నేరుగా వినియోగదారులకు విక్రయించినప్పుడే అధిక ఆదాయం పొందగలరని, ఇందుకోసం సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతుల కోసం ప్రత్యేకంగా 'టీజీ ఆర్గానిక్స్' యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ యాప్‌లో సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతుల పూర్తి వివరాలు పొందుపరచామని, సేంద్రియ ఉత్పత్తులు కోరుకునే వినియోగదారులు ఈ యాప్ ద్వారా సరైన సమాచారం పొంది నేరుగా కొనుగోలు చేయవచ్చని వివరించారు. దళారీ వ్యవస్థపై ఆధారపడకుండా రైతులు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీఓ)గా ఏర్పడి సొంతంగా మార్కెటింగ్ చేసుకున్నప్పుడే ఆదాయం పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ సంఘాల బలోపేతం కోసం ఈ నెలలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులంతా కలిసి రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో సమావేశమై, వాటి బలోపేతానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.జాతీయ

ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకం అమలు తీరు గురించి వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి, ఐఏఎస్ మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయం చేపడుతున్న రైతులను ప్రోత్సహించేలా ఈ పథకం ద్వారా క్షేత్రస్థాయిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లను ఏర్పాటు చేసి, గ్రామస్థాయిలో సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ, సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు ఫలితాల పత్రాలను అందజేస్తున్నామని, గ్రామస్థాయిలోనే బయో రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేసి ఘనజీవామృతం, బీజామృతం, జీవామృతం వంటి కషాయాల తయారీపై శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఏడు వరి సన్న రకాలు పండించిన రైతుల నుండి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసి, క్వింటాలుకు రూ.500 బోనస్ అందించాలని నిర్ణయించిన నేపథ్యంలో, ఈ విత్తనాలు వేసిన రైతులు తమ కొనుగోలు వివరాలను సంబంధిత డీలర్ల వద్ద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, డీలర్ల వద్ద కొనుగోలు చేయకుండా సొంత విత్తనాలను వినియోగించిన రైతులు స్వీయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించి, వ్యవసాయ విస్తరణాధికారి వద్ద ఆన్‌లైన్‌లో తమ సాగు వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

అలాగే, రైతులు తాము సాగు చేసిన వివిధ పంటల విస్తీర్ణ వివరాలను తమ పొలాల వద్దకు వచ్చే వ్యవసాయ వాలంటీర్లకు అందజేసి, డిజిటల్ క్రాప్ బుకింగ్ యాప్‌లో నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంట వివరాలు నమోదైన అనంతరం రైతులకు మెసేజ్ రూపంలో నిర్ధారణ సమాచారం అందుతుందని, ఇందులో ఏమైనా తేడాలు ఉంటే 72 గంటల్లోపు వ్యవసాయ విస్తరణాధికారిని కలిసి సరిచేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ రెండు అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు.

అనంతరం రాజేంద్రనగర్‌లోని కూరగాయల పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డా. జె. శ్రీనివాస్, ఎల్‌నినో నేపథ్యంలో పండిస్తున్న కూరగాయల పంటల యాజమాన్యంపై రైతులకు సూచనలు అందించారు.కార్యక్రమం చివరిలో శాస్త్రవేత్తలు, అధికారులతో రైతులు నేరుగా ముఖాముఖి నిర్వహించి, తమ సందేహాలు, సూచనలు తెలియజేశారు.

గాంధీభవన్ :-

టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు పదవీ బాధ్యతలు స్వీకరించి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేడు గాంధీభవన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీభవన్‌కు విచ్చేసిన మహేశ్ కుమార్ గౌడ్ గారికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చి, డప్పు కళాకారులతో ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. మహేశ్ కుమార్ గౌడ్ గారి సారధ్యంలో టీపీసీసీ బలమైన శక్తిగా మారిందని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు–-పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ గార్ల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమై, రానున్న రోజుల్లో మరోసారి రాష్ట్రంలో విజయఢంకా మోగిస్తుందని జక్కిడి శివచరణ్ రెడ్డి గారు ధీమా వ్యక్తం చేశారు.

శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా రెండేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు ??

తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారి నాయకత్వంలో, గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ తరపున మంగళహారతులతో స్వాగతం పలికి, కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించాం.

కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తూ, మహిళా నాయకులు మరియు కార్యకర్తలకు ప్రోత్సాహం అందిస్తున్న ఆయన నాయకత్వం స్ఫూర్తిదాయకం. ఆయన నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షిస్తున్నాను.

డా. రేఖ బోయలపల్లి
ఉపాధ్యక్షురాలు
తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

ఆదివాసులను ఆదుకోవాలి

ఆదివాసుల జీవన విధానం పర్యావరణం, అడవులు, అక్కడ ఉండే సహజ వనరులు మొదలైన వాటితో ముడిపడి ఉన్నది. కానీ నవీన సమాజం వారి హక్కుల నుండి దూరం చేసే సంక్షోభం నుండి వీరిని రక్షించాల్సిన అనివార్యత ఎంతైనా ఉంది. ఇప్పటికే 1994లో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించడం జరిగింది. కానీ అదిమ జనుల హక్కులు, వాటి రక్షణే ధ్యేయంగా, ఆదివాసీల హక్కుల రక్షణకు, వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ఐక్యరాజ్యసమితి స్థానిక ప్రజలపై కొనసాగుతున్న హింస, దుర్వినియోగం మీద 'యునైటెడ్ నేషన్స్ డిక్లరేషన్ ఆన్ ది రైట్స్ ఆఫ్ ఇండిజినస్ పీపుల్స్' 2006, జూన్ 29న మానవహక్కుల కౌన్సిల్ ఆదివాసీల హక్కుల రక్షణకై ఒక తీర్మానం జరగాలని సూచించింది. అప్పుడు మానవ హక్కుల కౌన్సిల్, యుఎన్ఎం లు కలిసి ఆదివాసీల హక్కుల రక్షణకు తీర్మానించాయి. ఈ తీర్మానం 61/295 ప్రకారం జనరల్ అసెంబ్లీ 2007 సదస్సులో ప్రతి ఏటా సెప్టెంబర్ 13 తేదీని ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీ హక్కుల దినంగా జరుపుకోవాలని ప్రకటించింది. దీనిని వర్కింగ్ గ్రూప్ సమావేశంలో చర్చించి అదివాసుల హక్కులు, భాషలు, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆదివాసీలు వివక్ష నుండి స్వతంత్రత పొంది శాశ్వతంగా స్వేచ్ఛ పొందడా నికి అమలు చేయాల్సిన ముఖ్య అంశాలను వెల్లడించింది.

రాజ్యాంగ హక్కులు తెలుసుకోండి యుఎన్ఓ 1982లో ప్రపంచంలోని ఆదివాసీలను విశ్వమానవులుగా గుర్తించినపుడు, వారికున్న ప్రత్యేక హక్కులను రక్షణ కల్పించాల్సిన బాధ్యతను ఈ హక్కుల దినోత్సవం గుర్తుచేస్తుంది. ఈ కమిటీ గుర్తించిన ముఖ్యమైన అంశాలు రాజకీయ. సామాజిక, ఆర్థిక సాధికారత, సంస్కృతి, సాంప్రదాయాలు, చరిత్ర, వేదాంత శాస్త్రం, వారసత్వ భూమి హక్కులు, స్థానిక వనరులు, అలాగే అన్ని రకాల వివక్షలు మొదలైన వారి హక్కులను రక్షించాల్సిన అవసరం ఉందని, వాటిని గౌరవిస్తూ ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ఆ సమావేశంలో తీర్మానించిన అంశాలను వెల్లడించిన అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్‌ను అనుసరిస్తూ సెప్టెంబర్ 13ను అంతర్జాతీయ ఆదివాసీ హక్కుల దినోత్సవంగా గుర్తించడం జరిగింది. ఈ డిక్లరేషన్‌లో మొత్తం 46 ప్రకరణలు పొందుపరిచారు. ఈ 46 ప్రకరణలలో ముఖ్యమైనవి మచ్చుకు కొన్ని. అధికరణ (1) ప్రపంచ మానవ హక్కుల చట్టం ప్రకారం, ఆదివాసీలు స్వేచ్ఛగా మానవహక్కులు, ప్రాథమిక హక్కులను కలిగి వాటిని ఆనందంగా అనుభవించాలి. ఎటువంటి వివక్షకు గురికావద్దు. అధికరణ (2): ఆదివాసీలు ఎటువంటి వివక్ష లేకుండా ఇతరులతోపాటు సమానంగా హక్కులను అనుభవించాలి. అధికరణ (3): ఆదివాసీలు సంకల్పంతో వారి ఇష్ట ప్రకారం, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధికి తోడ్పడు అంశాలను వారి ఇష్టమైన రీతిలో నిర్వహించుకొని అభివృద్ధి చెందవచ్చు. అధికరణ (4): వీరు స్వయం ప్రతిపత్తి, స్వయం పాలనను వారి అంతరంగిక స్థానిక అంశాలలో నిర్వహించుకోవచ్చు. అదే విధంగా ఆర్థిక వనరులు, సముపార్జనను వారు ఇష్టమైన రీతిలో నిర్వహించుకోవచ్చును. అధికరణ (5): ఆదివాసీలకు రాజకీయంగా, ఆర్థికంగా, చట్టాలను బలోపేతం చేసుకునే అధికారం కలదు. అధికరణ(6) ప్రతి ఆదివాసీ ఏ దేశంలో నివసిస్తున్నప్పటికీ ఆదేశ పౌరసత్వం పొందే ఉండే హక్కును కలిగి ఉంటాడు. ఆధికరణ(7); ప్రతి ఆదివాసీ మానసిక సమగ్రతలో జీవితంలో స్వేచ్ఛ, రక్షణ హక్కును కలిగి ఎటువంటి మారణ హటరీమానికి గురికాకుండా, వ్యక్తిగతంగా, సమూహంగా, రక్షణతో కూడిన శాంతి, రక్షణ కలిగి బలవంతపు చర్యలు వీరి మీద, పిల్లల మీద లేకుండా ఉండే హక్కు అధికరణ(8): జాతిపరంగా రెచ్చగొట్టే చర్యలు, వివక్ష ఉండకూడదు. వారి సంస్కృతి, సాంప్రదాయాలు రక్షణ కలిగి విలువలు కలిగి ఉండాలి. మానవహక్కులకు మద్దతివ్వండి మరిన్ని కనుగొనండి కొత్త హాబీలు నేర్చుకోండి గిరిజన కళలను కనుగొనండి ఫిలాసఫీ భూమిపై హక్కులు కాలరాయకుండా, వనరుల దోపిడీ జరగకుండా బాధ్యతాయుతమైన యంత్రాంగాన్ని ఆయా రాష్ట్రాలే తమ బాధ్యతగా కల్పించాలి. అధికరణ (9) : ఆదివాసీలు సంస్కృతి, సాంప్రదాయులకు అనుగుణంగా ఏదైనా జాతీయతను కలిగి వుండవచ్చును. వీట్పి ఎట్టి వివక్ష చూపరాదు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మన ఆదివాసీ సమాజాలకు ఆగస్టు 9 ఆదివాసీ దినోత్సవం గురించి తెలిసినంతగా ఆదివాసీ హక్కుల దినం గురించి తెలియకపోవడానికి కారణం నేటి ప్రభుత్వాల అలసత్వం. ఐక్యరాజ్య సమితి సూచన మేరకు దేశ మంతటా ఆదివాసీల హక్కులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలి. వీటి గురించి వివరించేందుకు 2023, సెప్టెంబర్ 12, 13 తేదీలలోలో ఆధార్ సొసైటీ, ఎఐడబ్లుసిఎ, ఆదివాసీ అడ్వకేట్ అసోసియేషన్, ఆదివాసీ సమన్వయ మంచ్ సంయుక్తంగా భద్రాచలంలో ఒక సదస్సు నిర్వహించి అవగాహన కల్పించింది.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

ముంబయి :

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం

వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్ధక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్ధక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

ముంబయి :

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ అలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్‌ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,

అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ–పేపర్ చందా ఈ–పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ఝు౦% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి :

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

అన్వేషనేత్రం

ఈరోజు సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌లో కోదాడ మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించిన అధికారులు ఇప్పటివరకు జరిగిన ఏర్పాట్ల పురోగతిని సమీక్షించడం జరిగింది ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖమాత్యలు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సూర్య పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అనేకమంది నాయకులు యువకులు పాల్గొని సెప్టెంబర్ 19న నిర్వహించనున్న కోదాడ మెగా జాబ్ మేళాలో సుమారు 300 కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకురావడంతో పాటు, 3,500కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. అభ్యర్థులకు వివిధ కంపెనీల్లో బహుళ ఇంటర్వ్యూ అవకాశాలు కల్పించనున్నారు.

పరిశ్రమలు--యువత మధ్య బలమైన అనుసంధానం ఏర్పడితే విద్యకు, ఉపాధికి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల యువతకు ఉద్యోగ అవకాశాలను మరింత చేరువ చేయవచ్చు.

“ఒక పనిలో విజయం సాధించాలంటే ముందు దాన్ని ప్రేమించాలి - మోక్షగుండం విశ్వేశ్వరయ్య”

“తాగు, సాగునీటి ప్రాజెక్టులతో నవ భారత నిర్మాణానికి సేవలు అందించిన గొప్ప ఇంజనీర్ “సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య” గారి “జయంతి” నేడు..

ఆ మహనీయుడి జయంతి సందర్భంగా ఇంజనీర్లందరికి “ఇంజనీర్స్ దే” శుభాకాంక్షలు..!”

నేనావత్ బాలు నాయక్

శాసనసభ్యులు-దేవరకొండ

హమారా ప్రసాదు అనే వ్యక్తి పైన దేశద్రోహం కేసు పెట్టి అరెస్ట్ చేయాలి.. పనికర కృష్ణ బహుజన

. ఈరోజు జై భీమ్ ఆర్ట్ అసోసియేషన్ రాజీవ్ గృహకల్ప కుంట్లూర్ వారి ఆధ్వర్యంలో నాగోల్ పోలీస్ స్టేషన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పైన అనుచిత వ్యాఖ్యలు చేసి, కల్పిత నాయకుడు అని దుష్ప్రచారం చేస్తూ ఆయనపై ఏకంగా పుస్తకం ప్రచురించే ప్రయత్నం చేస్తున్నా వ్యక్తి పైన కేసు నమోదు చేసి అట్టి పుస్తకాన్ని నిలుపుదల చేయాలని సిఐ మఖ్దుల్ జానీ గారికి కలిసి దరఖాస్తు ఇవ్వడం జరిగింది............................

ఈ సందర్భంగా జై భీమ్ ఆర్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పనికర కృష్ణ బహుజన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని ఒక పథకం ప్రకారం గత కొంతకాలంగా అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని వ్రాయలేదని అలాగే అంబేద్కర్ కల్పిత నాయకుడని దుష్ప్రచారాన్ని చేస్తూ ఆయనపై ఏకంగా ఒక పుస్తకాన్ని వ్రాసి ఈనెల 18 తేదీన విడుదల చేస్తున్నట్లు హైదరాబాద్ కు చెందిన హమారా ప్రసాద్ అనే దేశద్రోహి ప్రకటించడం సిగ్గు చేటు అని ఆయన అన్నారు.

కులాల మధ్య, మతాల మధ్య, ఉన్నతమైన వ్యక్తుల ఔన్నత్యాన్ని భంగం కలిగించే విధంగా ఏ వ్యక్తులైన ప్రవర్తించడం కానీ పుస్తకాలు రాయడం గానీ చేస్తే వాటిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిషేదించే అధికారం

ఉంది. కాబట్టి హమారా ప్రసాద్ అనే వ్యక్తి కులాలను ,మతాలను రెచ్చగొడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా సమాజంలో అశాంతి నెలకొల్పే ప్రయత్నం చేస్తున్న హమారా ప్రసాద్ ని వెంటనే అరెస్టు చేసే దేశద్రోహం కేసు పెట్టి పుస్తకాన్ని వెంటనే నిలుపుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మంచాల మారయ్య గారు, సంయుక్త కార్యదర్శి తునిక భాస్కర్ గారు, కోశాధికారి నల్ల యాదయ్య గారు, తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

అన్వేషనేత్రం మిర్యాలగూడ సెప్టెంబర్ 15 :

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నియోజకవర్గానికి చెందిన 256 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1 కోటి 30 లక్షల 50 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ భరోసా కల్పిస్తోందని

తెలిపారు.ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,సర్పంచులు, కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

తెలియకపోవడం తప్పు కాదు...

తెలుసుకోకుండా మాట్లాడటమే జర్నలిస్టుకు తప్పు!

జర్నలిజం గురించి మాట్లాడేటప్పుడు నాకు గుర్తుకొచ్చే ఒక సంఘటన ఉంది.

తిరుమలలో ఒక సందర్భంలో అప్పటి తమిళనాడు గవర్నర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య గారు మీడియాతో మాట్లాడి వెళ్తున్నారు.

అక్కడే ఉన్న మరో వ్యక్తి కెమెరాతో ఆయన దగ్గరకు వెళ్లి---

“సార్... ఇంతకుముందు వాళ్లతో ఏం మాట్లాడారు? నాకు కూడా చెప్పండి సార్...” అని అడిగారు.

అప్పుడు రోశయ్య గారు---



“ఇంతకీ నేను ఎవరో తెలుసా మీకు?” అని ప్రశ్నించారు.

ఆ వ్యక్తి దగ్గర సమాధానం లేదు!

ఈ సంఘటనను ఎవరినీ కించపరచడానికి చెప్పడం లేదు. జర్నలిజంలో విషయ పరిజ్ఞానం ఎంత ముఖ్యమో చెప్పడానికి మాత్రమే ఒక ఉదాహరణ.

తెలియకపోవడం తప్పు కాదు. ప్రపంచంలోని ప్రతి విషయం ప్రతి ఒక్కరికీ తెలియదు. నాకు తెలియని విషయాలు కూడా ఎన్నో ఉంటాయి. కానీ తెలుసుకొని మాట్లాడాలనే ప్రయత్నం మాత్రం ఉండాలి.

ముఖ్యంగా రాజకీయ జర్నలిజం చేసే వారికి రాజ్యాంగం, చట్టసభలు, ఎన్నికల వ్యవస్థ, ప్రభుత్వం--పరిపాలనపై కనీస అవగాహన అవసరం.

శాసనసభ ఎలా పనిచేస్తుంది? సభాపతి అధికారాలేమిటి? ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటే దాని ప్రక్రియ ఏమిటి? బడ్జెట్ కేటాయింపు, నిధుల విడుదల ఒకటేనా? ఒకరిపై ఖీ×= నమోదైతే దాని చట్టపరమైన అర్థం ఏమిటి?

ఇలాంటి ప్రాథమిక విషయాలపై అవగాహన ఉంటే ప్రశ్నలో కూడా లోతు ఉంటుంది.

ఒక నాయకుడు “?500 కోట్లు ఇచ్చాం” అంటే అదే వార్తగా రికార్డు చేయడంతో ఆగిపోకుండా---

బడ్జెట్‌లో కేటాయించారా?

నిధులు విడుదలయ్యాయా?

పని ప్రారంభమైందా?

అని అడగగలగాలి.

అదే జర్నలిస్టు ప్రత్యేకత.

ఇప్పుడు టీవీ ఛానళ్లతో పాటు యూట్యూబ్, సోషల్ మీడియా వేదికలు పెరిగాయి. ఎంతోమంది జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో కష్టపడి ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్నారు. వారి కృషిని గౌరవిస్తూనే, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావడం కూడా అవసరం.

ఎందుకంటే---

జర్నలిస్టు బలం చేతిలో ఉన్న మైకులో కాదు...

అతను అడిగే ప్రశ్నలో ఉంటుంది.

ఆ ప్రశ్న బలం గొంతులో కాదు...

విషయంపై ఉన్న అవగాహనలో ఉంటుంది.

అందుకే నా భావన ఒక్కటే---

తెలియకపోవడం తప్పు కాదు.

తెలుసుకోవడానికి ప్రయత్నించకపోవడమే తప్పు.

తెలుసుకొని, బాధ్యతగా ప్రశ్నించడం మంచి జర్నలిజానికి మరింత గౌరవాన్ని తీసుకొస్తుంది.

గుడిపాటి సైదులు బాబు

అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం..సెప్టెంబర్ 15

ప్రజలే పాలకులు... ప్రజలే భాగస్వాములు... ప్రజలే ప్రజాస్వామ్యానికి బలం.
ప్రజల అభిప్రాయానికి గౌరవం ఇవ్వడం, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడం, స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే అవకాశం ఉండడం ప్రజాస్వామ్యానికి ప్రాణం.
ఓటు హక్కు వినియోగించుకోవడం మాత్రమే కాదు...
ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, పాలనలో భాగస్వాములు కావడం, హక్కులతో పాటు బాధ్యతలను నిర్వర్తించడం కూడా ప్రజాస్వామ్య స్ఫూర్తే.
ప్రజల కోసం... ప్రజల చేత... ప్రజల పాలన --- అదే నిజమైన ప్రజాస్వామ్యం.
అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా
ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ప్రజల హక్కుల కోసం నిలబడే ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు.

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3.50 లక్షల ఎల్ఓసీ పత్రం అందజేసిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం గారు

నకిరేకల్ :-

అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన బట్టు నరహరి గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎల్ఓసీ) ద్వారా మంజూరైన రూ.3,50,000/-ల ఆర్థిక సహాయ మంజూరు పత్రాన్ని (కాపీ) నేడు వారి కుటుంబ సభ్యులకు అందజేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసాగా నిలుస్తోందని, ఆపద సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా :-

రామన్నపేట మండలం నీర్నేముల గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి గారి సతీమణి కందిమల్ల ప్రేమలత గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సర్పంచ్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించిన.,
ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..

నకిరేకల్ నియోజకవర్గం :-
ప్రమాద బాధిత కుటుంబాలకు రూ.15 లక్షల ఆర్థిక సహాయం అందజేసిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం గారు కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన పసల పూజిత, స్వాతిక, పసల తేజస్వి, సిరిల్ కుమార్, పవన్ కుమార్ అనే చిన్నారులు 2017లో ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు.ఆ సమయంలో కూడా ఎమ్మెల్యేగా ఉన్న నేటి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఆనాడు బాధిత కుటుంబాలను పరామర్శించి, ఒక్కో కుటుంబానికి తక్షణ సహాయం క్రింద రూ.1 లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.తదుపరి వారికి ఏ సహాయం అందని యెడల ఎమ్మెల్యే గారి చొరవతో ప్రభుత్వం ద్వారా బాధిత కుటుంబాలకు జవీ=ఖీ క్రింద రూ.15 లక్షలు మంజూరు చేయించి, ఆ ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును నేడు మూడు బాధిత కుటుంబాల సభ్యులకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారికి మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.బాధిత కుటుంబాలకు అండగా నిలిచి, వారి సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు తెలిపారు.

చిట్యాలలో సిమెంట్ బ్రిక్స్ కంపెనీ ప్రారంభించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం గారు

నకిరేకల్ నియోజకవర్గం :-

చిట్యాల మున్సిపాలిటీ 09వ వార్డు కౌన్సిలర్ ఏర్పుల పరమేశ్ గారు నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంట్ బ్రిక్స్ కంపెనీని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ప్రారంభించి, యజమాని ఏర్పుల పరమేశ్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, స్థానిక మున్సిపల్ చైర్మన్ పందిరి గీత--రమేష్, వైస్ చైర్మన్ గుండబోయిన లక్ష్మి--సైదులు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏద్దులపూరి కృష్ణ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ - పాల్గొన్న ప్రభుత్వ విప్ వేముల వీరేశం గారు

నకిరేకల్ నియోజకవర్గం :-

కేతేపల్లి మండల కేంద్రంలోని జ్యోతి ఫంక్షన్ హాల్ లో మండలానికి సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులు, సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

నకిరేకల్ నియోజకవర్గం :-

కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామానికి చెందిన వార్డు మెంబర్ వడ్డె ప్రభాకర్ గారు, విద్యా కమిటీ చైర్మన్ కందుకూరి నాగయ్య గారు, వస్కుల వెంకన్న గారు, వడ్డె ఎల్లేశ్ గారు, వడ్డె రాంబాబు గారు, వడ్డె మాణిక్యం గారు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పాలనకు ఆకర్షితులై పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు.

ములకలపల్లి మండల కమ్మ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

అధ్యక్షుడిగా తేళ్ళ చెన్నయ్య ఉపాధ్యక్షులు అనుమాల సత్యనారాయణ

ములకలపల్లి,అన్వేషనేత్రం సెప్టెంబర్ 15 :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల కమ్మ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.స్థానిక మండల కేంద్రంలో సమాజ ప్రముఖులు, సభ్యుల సమక్షంలో జరిగిన ముఖ్య సమావేశంలో ఈ ఎన్నికను లాంఛనంగా పూర్తి చేసి, కమిటీని అధికారికంగా ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా తేళ్ళ చేన్నయ్య,ఉపాధ్యక్షుడిగా అనుమాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా నందమూరి సురేష్, కోశాధికారిగా సాయిని మధుసూదన్‌రావు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా.. బాల అప్పారావు,చీకటి ప్రకాష్, మాచినేని సత్యనారాయణ, కరుటూరి వెంకటేశ్వరరావు, గంగవరపు సుధాకర్, నరుకుళ్ళ రంగారావు, మున్నా భాను, యలమంచిలి సునీల్, ఓలూరి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. అలాగే గౌరవ సలహాదారులుగా పర్వతనేని అమర్‌నాథ్, తన్నీరు చిన్న పుల్లయ్య, పేరసాని శ్రీనివాసరావు, కరుటూరి కృష్ణలను నియమించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. మండలంలో కమ్మ సంఘం ఐక్యతకు, బలోపేతానికి, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులకు పలువురు శాలువాలు కప్పి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్

–పెద్దిరెడ్డిగూడెంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

అన్నపురెడ్డిపల్లి,అన్వేషనేత్రం సెప్టెంబర్ 15 :

పెద్దిరెడ్డిగూడెం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి బాబు రావు మాట్లాడుతూ, రైతులందరూ తప్పనిసరిగా కనీసం ఎకరం చొప్పున ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు.

ఈ విధానంలో రసాయనిక ఎరువులు, పురుగుమందులు పూర్తిగా నిషేధమని, నేలను ఎప్పుడూ పంటలతో కప్పి ఉంచుతూ పంట మార్పిడి చేయాలని తెలిపారు. పాడి పరిశ్రమను అనుసంధానించడం, కలుపుతో సహా అన్ని సేంద్రియ వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చడం, వరిలో పచ్చిరొట్ట ఎరువులు, అజోల్లా, జీవామృతం, బయోచార్ వాడకం వల్ల నేల సారం, వానపాములు వృద్ధి చెంది పంటలకు మేలు జరుగుతుందని వివరించారు. వరిని నేరుగా అమ్మకుండా విలువ జోడింపు ద్వారా రైతులు లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఏడిఏ రవి కుమార్,ఎంఏఓ అనూష,ఏఈఓ సంధ్య రాణి, ఉప సర్పంచ్ నరేష్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్ గణేష్ చౌరస్తాలో హై మాస్ట్ లైట్ల ప్రారంభం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :15 (అన్వేషనేత్రం):

సూర్యాపేట మున్సిపాలిటీలోని 33 వ వార్డు విద్యానగర్ గణేష్ చౌరస్తాలో హై మాస్ట్ లైట్లను సోమవారం రాత్రి ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పన భద్రత కల్పించడం భాగంగానే స్థానిక కౌన్సిలర్ నాగుల వాసు కోరిక మేరకు గణేష్ చౌరస్తాలో హైమాస్ట్ లైట్స్ లను ప్రారంభించామని అన్నారు. స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి జయంతి రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు మున్సిపాలిటీ ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ , కౌన్సిలర్ లు కొండపల్లి

దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్,పార్టీ నాయకులు వీరన్న నాయక్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పడిదల రవి, నరేందర్ నాయుడు,రాచకొండ శ్రీనివాస్, వార్డు ప్రముఖులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో బహిరంగ సభ ను విజయవంతం చేయాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీసంశెట్టి పూర్ణచంద్రరావు పిలుపు

పాల్వంచ అన్వేషనేత్రం సెప్టెంబర్ 15 :

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల వారోత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 17న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీసంశెట్టి పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు.పాల్వంచ మండలం సత్యనారాయణపురం (మొండికట్ట) గ్రామంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు కొంగర అప్పారావు అధ్యక్షతన అమరవీరుల వారోత్సవ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4,500 మందికి పైగా అమరులయ్యారని, భూమి, భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం సాగిన పోరాటంలో వేలాది గ్రామాలను విముక్తి చేసి భూములను పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు.సెప్టెంబర్ 17ను విద్రోహ, విమోచన దినంగా కాకుండా విలీన దినంగా గుర్తించాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని అన్నారు. సీపీఐ జిల్లా సమితి సభ్యుడు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల నిరుద్యోగం, నిత్యావసర ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి సమస్యలు పెరుగుతున్నాయని విమర్శించారు. ప్రజలు కుల, మత, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా సమసమాజ స్థాపన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణపురం సర్పంచ్ జర్పుల సంధ్య, కారేగట్టు సర్పంచ్ వట్టం బాబురావు, మందరికలపాడు సర్పంచ్ బానోత్ లక్ష్మి, పలువురు ప్రజా సంఘాల నాయకులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇంజనీర్ల సేవలతోనే రాష్ట్ర ప్రగతి: కోమటిరెడ్డి

జాతీయ ఇంజినీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లకు శుభాకాంక్షలు

నల్లగొండ, సెప్టెంబర్ 15,(అన్వేషనేత్రం ప్రతినిధి)

భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న జాతీయ ఇంజినీర్స్ డే సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ ఇంజనీర్లు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ లింగారెడ్డి, ముఖ్య ఇంజినీర్లు బీవీ రావు, ధర్మారెడ్డి, వసంత్ నాయక్, నర్సింగ్‌రావు, వనజతో పాటు పలువురు ఇంజనీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రమశిక్షణ, అంకితభావం, దూరదృష్టి నేటి తరం ఇంజనీర్లకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. తెలంగాణలో నాణ్యమైన మౌలిక వసతులు కల్పించి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఇంజనీర్లు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

ప్రజా కళా జాతరను జయప్రదం చేయండి.

అరుణోదయలో 52 ఏండ్ల విమలక్క ప్రస్థానం

ఏకధాటిగా 50 గంటల పాటు ఆటపాట తో సాగే ప్రజా కళా జాతర

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 15 (అన్వేషనేత్రం):

హైదరాబాద్ లోని ఆర్టీసి కళ్యాణ మండపం,(అరుణోదయ నాగన్న ప్రాంగణం)బాగ్‌లింగంపల్లి యందు నిర్వహించనున్న ప్రజా కళా జాతరను జయప్రదం చేయాలని రైతు కూలి సంఘం నాయకులు బోడ బాలస్వామి అన్నారు. ఈ సందర్భంగా యాభై రెండేళ్ళ అరుణోదయలో యాభై ఏళ్ళ విమలక్క ప్రస్థానం 50 గంటల పాటు ఏకధాటిగా పాటా–ఆటా–మాటలతో సాగే ప్రజా కళా జాతర కరపత్రాన్ని నేడు సూర్యాపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు రైతు–కూలీ సంఘం,ప్రజా కళా జాతర ఆహ్వాన సంఘం కమిటీ ఆధ్వర్యంలో ప్రజా కళా జాతర కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ నెల 26–27–28 (సెప్టెంబర్)2026 తేదీలలో 50 గంటల పాటు ప్రజా కళాజాతర హైదరాబాద్ లోని ఆర్టీసి కళ్యాణ మండపం,(అరుణోదయ నాగన్న ప్రాంగణం)బాగ్‌లింగంపల్లి యందు నిర్వహించ బడుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 1960–70 ల కల్లోల దశాబ్దంలో నక్సల్బరి–శ్రీకాకుళం–గోదావరిలోయ విప్లవోద్యమాలు అరుణోదయ ఏర్పాటుకు ప్రేరణ నిచ్చాయన్నారు. సహజంగానే విప్లవోద్యమాలు విప్లవ కవులను–కళాకారులను సృష్టించుకుంటాయి.కానీ అలాంటి విప్లవ ప్రజా సాంస్కృతికోద్యమాల్లో చివరికంటా నిలబడే వాళ్ళు అరుదుగా ఉంటారన్నారు.అలాంటి అరుదైన వ్యక్తుల్లో విమలక్క ఒకరన్నారు. ఇంట్లో నుండే తండ్రి, అమరుడు,తెలంగాణ సాయుధ పోరాట వీరుడు కామ్రేడ్ బంద్రు నర్సింహులు పోరాట వారసత్వాన్ని ఆమె అందుకుందన్నారు. ఎనిమిది పదులు దాటి కనుమూసిన తల్లి బంద్రు నర్సమ్మ కాయకష్టాన్ని, ఆత్మీయ ప్రేమలను పుణికిపుచ్చుకుందన్నారు. విప్లవ కార్యకర్త,కవి కామ్రేడ్ మిత్ర జీవిత సహచర్యం ఆమె విప్లవ ప్రజా కళా జీవితానికి తోడయ్యిందని,వందలాది మంది అమరుల త్యాగాలు ఆమెను ఆగిపోకుండా వెన్నుతట్టి ముందుకు నడిపించా యన్నారు.ఇంటి పక్క పొలంలో నాట్ల

పాటలు, ఇంటి ముందు బతుకమ్మ ఆటా–పాటలు బాల్యం నుండే ఆమెను గాఢంగా ప్రభావితం చేశాయన్నారు. ఒగ్గు,ఢమరుకం శబ్దంతో కథా గానమైనా,పీరీల ఆటలైనా–పాటలైనా, బాలసంతు గంటల మేలుకొలుపులైనా,చిందు బాగోతాలైనా,శారద వీణపై పలికిన కమ్యూనిస్టు చింతలాపుడి రాంరెడ్డి కథయినా,బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న వీరగాథైనా, కిన్నెరపై పలికిన పండుగల సాయన్న సాహస గాథయినా విమలక్కనే కాదు, తెలంగాణ కవి గాయకులెందరినో ప్రభావితం చేశాయన్నారు. తెలంగాణ ప్రజా కళలు, జానపదాలు విప్లవతత్వంతో తెలంగాణ సమాజాన్ని విడదీయలేనంతగా పెనవేసుకున్నాయన్నారు. బుర్రకథ,ఒగ్గు కథ,భూమి బాగోతం,బతుకమ్మ, కోయ–గోండు నృత్యాలు, ప్రత్యేకించి సిగ్నేచర్ డ్యాన్సులో డప్పు కళాకారుల నృత్యం లాంటివి ఎన్నో ఆమె ప్రదర్శనలలో భాగమై ఉన్నాయి.ఇవే నేటి ప్రజా కళాజాతరకు ప్రేరణ అన్నారు.50 ఏళ్ల కాలంలో విమలక్క పాడిన పాటలన్నీ పాడుతూ ఆమెతో గొంతు కలుపుదాం.తద్వారా ప్రజా ఉద్యమాలతో మమేకమౌదాం.విమలక్క ఆడిన ఆటలకు పాదం కలుపుదాం.తద్వారా ప్రజా ఉద్యమాలలో నిలబడుదాం.విమలక్కనే కాదు మొత్తం తెలుగు సమాజాన్ని,భారతదేశాన్నిఉర్రూతలూగించిన జానపద సంపదతో, లెక్కలేనన్ని కళారూపాలతో మమేకమౌదాం.అందుకే విమలక్క యాభై ఏళ్ల పాటు పాడుతున్న విప్లవ పాటలు,కుల హక్కుల పాటలు,సామాజికోద్యమ పాటలు,పర్యావరణ పాటలు,అమరుల స్మృతి గీతాలు,స్త్రీ విముక్తి గీతాలు,ఆదివాసీ స్వయం పాలనా పాటలు, బృందగానాలు అన్నీ కలిసి పాడుదాం. కార్పోరేటీకరణ, మనువాదాలు కవల పిల్లలై సాగిస్తున్న దాడులను నిరసిస్తూ ఆమె పాడిన పాటలతో, వర్తమానంలో సాగుతున్న ఉద్యమాలతో మమేకమవుదాం.

ప్రజా కోణం నుండి ప్రదర్శించబడుతున్న సకల నృత్య రీతులు, కళారూపాలు అన్నీ ప్రదర్శిద్దాం.అదే సమయంలో ఆమె ప్రదర్శించిన బుర్రకథ, ఒగ్గు కథ, బ్యాలే,నృత్య నాటిక మొదలుకొని అన్ని మనమే మళ్ళీ ప్రదర్శన చేద్దాం.తెలుగు నేలపై ప్రత్యేకించి కళల కాణాచిగా తెలంగాణలో ఉదయించిన అన్ని కళల ప్రదర్శనకు 50 గంటల పాటు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.

అరుణోదయ విమలక్క ఒక వ్యక్తి కాదు, సామూహిక శక్తి అన్నారు.

బహుజన బతుకమ్మను తలకెత్తుకుని 15 ఏళ్లుగా తెలంగాణ అంతటా కలియతిరిగిందన్నారు.

తన ప్రస్థానంలో డజన్ల కొలది పాదయాత్రలు, అరెస్టులు, కేసులు, జైల్లో నిర్బంధించబడింది.

తెలంగాణ రాష్ట్ర ,ప్రజా కళాకారులను తీర్చిదిద్దుకోవడానికి విమలక్క ప్రస్థానం స్ఫూర్తిదాయకం కావాలని ఆశిస్తున్నాం.

50 గంటల పాటు సాగే ఈ ప్రజా కళా జాతర నిర్వహణ కమిటీలో స్వచ్ఛంధంగా భాగం కావాలని ఆయా సంస్థలను,శక్తులను, వ్యక్తులను సవినయంగా కోరుతున్నాం.వందలాది మంది కవులు –కళాకారులు, విద్యావేత్తలు,న్యాయ కోవిదులు, హక్కుల కార్యకర్తలు, ప్రజా వైద్యులు, కుల నిర్మూలనా వాదులు, జర్నలిస్టులు ప్రజా సంఘాల ప్రతినిధులు, ప్రజాస్వామిక– అభ్యుదయ శక్తులంతా పెద్ద ఎత్తున పాల్గొని ఈ

ఈ కార్యక్రమంలో బెల్లి నాగరాజు,నవిలి ఉపేందర్,బత్తుల గురువయ్య,కొరివి వీరన్న, దాసరి సురేష్, రాములు, సతీష్, మధుకర్, పవన్, శేఖర్, ఒగ్గు వెంకన్న, యాదగిరి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 19న కోదాడలో మెగా జాబ్ మేళా

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యం.

యువత సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 15 (అన్వేషనేత్రం):

నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సెప్టెంబర్ 19న కోదాడ పట్టణంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను సూర్యాపేట జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ.రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కోదాడ పట్టణంలో ఈ మెగా జాబ్ మేళాను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ తదితర విద్యార్హతలు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ప్రతిభకు తగిన ఉద్యోగాలను పొందాలని కోరారు.

అదేవిధంగా మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై ఈ నెల 15న కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న సన్నాహక సమావేశానికి ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ తదితర కళాశాలల యాజమాన్యాలు తప్పనిసరిగా హాజరై సహకరించాలని కోరారు. జాబ్ మేళా వివరాలను కళాశాలల ద్వారా ప్రతి నిరుద్యోగ యువతీ యువకుడికి చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కొప్పుల వేణారెడ్డి పిలుపునిచ్చారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

ఆట

బ్యాటింగ్ లైనప్‌పై టీమిండియాకు తలనొప్పే

అఫ్గానిస్థాన్‌తో మూడు టీ20ల సిరీస్‌లో బ్యాటింగ్ లైనప్‌ను ఎంచుకోవడం టీమిండియాకు తలనొప్పేనని సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా తిలక్ వర్మను ఏ స్థానంలో ఆడిస్తారని, అతని ఎంపిక సవాల్‌గా మారుతుందని తెలిపాడు. వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్‌లతో కూడిన భారత బ్యాటింగ్ లైనప్‌లో తిలక్ వర్మ బ్యాటింగ్ స్థానంపై సందేహాలు నెలకొన్నాయని డివిలియర్స్ చెప్పుకొచ్చాడు. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత టీ20 జట్టు.. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో ఘోర పరాజయాలను చవిచూసింది. ఆరు మ్యాచ్‌ల్లో చిత్తయ్యింది. ఆ తర్వాత జింబాబ్వే పర్యటనలో 3-0తో సిరీస్‌ను గెలుచుకుంది. సెప్టెంబర్ 13 నుంచి సొంతగడ్డపై అఫ్గానిస్థాన్‌తో మూడు టీ20ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ అనంతరం జపాన్‌తో చారిత్రాత్మక టీ20తో పాటు అక్కడే జరిగే ఆసియా గేమ్స్ 2026లో పాల్గొననుంది. టీమిండియా కాంబినేషన్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన డివిలియర్స్.. తిలక్ వర్మ బ్యాటింగ్ స్థానంపై సందేహం వ్యక్తం చేశాడు. 'బ్యాటర్లను ఎంపిక చేయడంలో కచ్చితంగా కొన్ని సమస్యలు ఉంటాయి. జట్టులో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్, సంజూ శాంసన్, వైభవ్ సూర్యవంశీ, తిలక్ వర్మ ఉన్నారు. ఇక్కడే టీమ్ కాంబినేషన్ ఎంచుకోవడం కొంచెం కష్టం అవుతుంది. తిలక్ వర్మ ఏ స్థానంలో బ్యాటింగ్ చేస్తాడు? ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 తర్వాత తిలక్ వర్మ 10 ఇన్నింగ్స్‌ల్లో 159.36 స్ట్రైక్‌రేట్‌తో 255 పరుగులు చేశాడు. అయితే అతను కేవలం మూడు సార్లు మాత్రమే 50 పరుగుల మార్కును దాటాడు. ఇది అతని బ్యాటింగ్‌లోని నిలకడలేనితనాన్ని సూచిస్తుంది. ఇది చాలా బలమైన జట్టు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ సరైన సమతుల్యతను సాధించడం కష్టం. ఇది టీ20 మ్యాచ్ కాబట్టి, వారు జట్టులోని చిన్న మార్పులు చేసి ఆడవచ్చు. ఆటగాళ్ల పాత్రలు వేర్వేరుగా ఉన్నప్పటికీ.. అఫ్గానిస్థాన్ వంటి ప్రమాదకరమైన జట్టును ఎదుర్కోబోతున్నందుకు ప్రతీ ఆటగాడి బాధ్యతను గుర్తు చేయడం చాలా కీలకం.'అని డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు.

మళ్లీ పూర్తి రిథమ్ సాధించా..

భారత స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్

శ్రీలంక టూర్ సందర్భంగా తన బౌలింగ్ వేగం, రిథమ్ పడిపోవడంపై భారత స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ పెదవి విప్పాడు. రెండు నెలల పాటు ఆటకు పూర్తిగా దూరంగా ఉండటం వల్లే క్రీజులో ఇబ్బంది పడ్డానని, అయితే దులీప్ ట్రోఫీ ఫైనల్లో సుదీర్ఘ స్పెల్స్ వేయడం ద్వారా తిరిగి పాత లయను అందుకున్నానని తెలిపాడు. శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో సిరాజ్ సాధారణంగా వేసే 140 కిలోమీటర్ల వేగానికి బదులు కేవలం 120ల వేగంతోనే బంతులు విసిరాడు. నాలుగు ఇన్నింగ్స్‌లలో కలిపి 44 ఓవర్లు వేసినప్పటికీ బ్యాటర్లను ఏమాత్రం ఇబ్బంది పెట్టలేకపోయాడు. దీనిపై దులీప్ ట్రోఫీ ఫైనల్ అనంతరం సిరాజ్ మాట్లాడుతూ, "రెండు నెలల సుదీర్ఘ బ్రేక్ తర్వాత నేరుగా మ్యాచ్‌లోకి అడుగుపెట్టడంతో నా రిథమ్ దెబ్బతింది. నేను పూర్తిగా రిథమ్‌పై ఆధారపడే బౌలర్‌ని. శరీర కదలికలు సమన్వయంలో లేకపోతే క్రీజులో వేగం చూపించలేను. నా రన్‌అప్‌లో కొన్ని అడుగులు చిన్నవిగా, మరికొన్ని పెద్దవిగా పడటంతో ఫ్లో మిస్సయి పేస్ తగ్గింది" అని వివరించాడు. జూన్ 8న అఫ్గానిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్ట్ ముగిసిన తర్వాత రెండు నెలల విశ్రాంతి తీసుకుని ఆగస్టు 7న శ్రీలంక పర్యటనకు సిరాజ్ వెళ్లాడు. అయితే చేపాక్‌లో ఈస్ట్ జోన్‌తో జరిగిన ఫైనల్లో సౌత్ జోన్ తరఫున 41 ఓవర్ల పాటు బౌలింగ్ చేయడం ద్వారా రాబోయే కఠినమైన సీజన్‌కు తన శరీరం పూర్తిగా సిద్ధమైందని సిరాజ్ భావిస్తున్నాడు. "ఇక్కడ అంతా దారికొచ్చింది, దాంతో సహజంగానే పేస్ పెరిగింది. కొలంబో టెస్ట్ తర్వాత కేవలం వారం రోజుల్లోనే చెన్నైకి వచ్చి భానుడి ప్రతాపంలో బౌలింగ్ చేయడం చాలా కష్టమనిపించింది. కానీ దేశానికి ఆడుతున్నప్పుడు ఎలాంటి సాకులు చెప్పకూడదు. మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్లు రాకపోయినా, పడిన కష్టం అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో తప్పక ఫలితాన్ని ఇస్తుంది. నా పదేళ్ల కెరీర్‌లో ఎప్పుడూ రెండు నెలల బ్రేక్ తీసుకోలేదు. నా శరీరం ఎక్కువ ఓవర్లు వేస్తేనే మెరుగ్గా స్పందిస్తుంది" అని అన్నాడు. ఈ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ప్రత్యర్థి ఈస్ట్ జోన్ తరఫున ఆడిన తన పాత భాగస్వామి మహమ్మద్ షమీతో సిరాజ్ కాసేపు మాట్లాడాడు. ఈ సంభాషణ గురించి షమీ స్పందిస్తూ, "మొదటి ఇన్నింగ్స్‌లో సిరాజ్ తన సహజమైన రిథమ్ కోసం ఇబ్బంది పడ్డాడు. మళ్లీ ఫామ్‌లోకి రావాలంటే నీ సహజమైన బలాలపై మాత్రమే దృష్టి పెట్టాలని అతడికి గుర్తుచేశాను. రన్‌అప్, రిథమ్ సరిగ్గా కుదిరితే లైన్ అండ్ లెంగ్త్ ఆటోమేటిక్‌గా సెట్ అవుతాయి" అని తెలిపాడు. సీనియర్ బౌలర్ ఇచ్చిన సలహాలు సిరాజ్ రెండో ఇన్నింగ్స్‌లో మెరుగ్గా బౌలింగ్ చేయడానికి తోడ్పడ్డాయి. పూర్తి ఫిట్‌నెస్‌తో పాటు రన్‌అప్ గాడిన పడటంతో రాబోయే న్యూజిలాండ్ సిరీస్‌లో సిరాజ్ మునుపటి వాడివేడి బంతులతో చెలరేగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రజెంట్ సిరాజ్.. ఎక్కువగా అంతర్జాతీయ టెస్టులు మాత్రమే ఆడుతున్నాడు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA

జూనియర్ ఎన్టీఆర్ డాన్స్ అంటే ఇష్టం

ఒకప్పుడు తన అందంతో కుర్రాళ్లను కవ్వించిన భామల్లో రంభ ఒకరు. ఆమె అందం నటన ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. అప్పట్లో స్టార్ హీరోల సరసన నటించింది మిప్పించింది. తన అందంతో ఇండస్ట్రీని ఊపేసింది. సినిమాలో హీరోయిన్ గా చేస్తూనే మరో వైపు స్పెషల్ సాంగ్స్ లోనూ మెప్పించింది రంభ. అందం అభినయంతో ఉర్రుతలూగించిన రంభ ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటున్నారు. రంభ గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు మరోసారి వైరల్ అవుతున్నాయి. ఈ ఇంటర్వ్యూలో తన కెరీర్, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను ప్రేక్షకులతో పంచుకున్నారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్ గురించి కొన్ని ఆసక్తికర కామెంట్స్ చేశారు రంభ. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మొన్నటి వరకు టాలీవుడ్ స్టార్ హీరోగా రాణించిన తారక్, ట్రిపుల్ ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగారు. ఇప్పుడు తారక్‌కు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్నారు. ఆయన డాన్స్‌లకు సపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. టాలీవుడ్‌లో బెస్ట్ డాన్సర్ ఎవరంటే ఎన్టీఆర్ పేరే చెబుతారు. ఎన్టీఆర్ డాన్స్ గురించి ఇప్పటికే చాలామంది సెలబ్రిటీలు ప్రశంసించారు. అలాగే నటి రంభ కూడా తారక్ డాన్స్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, జూనియర్ ఎన్టీఆర్ నటన అంటే ఎంతో ఇష్టమని తెలిపింది. తాను చేసిన ఐటెం సాంగ్స్ లో నాచోరే నాచోరే సాంగ్ అంటే ఇష్టమని రంభ చెప్పింది. ఎన్టీఆర్ డాన్స్ చేస్తే కన్నార్పకుండా చూస్తామని, ఆయన డెడికేషన్ చూస్తే పిచ్చెక్కుతుందని ఆమె పేర్కొంది. తన దృష్టిలో మైకేల్ జాక్సన్ కన్నా తారక్ బెస్ట్ డాన్సర్ అని రంభ ప్రశంసలతో ముంచెత్తింది. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రంభ మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ లతో సినిమా చేయాలనే తన కోరికను కూడా బయటపెట్టింది.

మహిళలే తాళి ఎందుకు ధరించాలి?

ఫస్ట్ మూవీ సొంతంతో సూపర్ సక్సెస్ అందుకున్న హీరోయిన్ నమిత... ఆ తర్వాత స్టార్ హీరోస్ సరసన నటించారు. పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె... వివాహ సంప్రదాయాలు, మహిళలపై సమాజంలో మోపుతున్న బాధ్యతలు, వివక్షల గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. అసలు పురుషులకు లేని నిబంధనలు మహిళలకే ఎందుకని ప్రశ్నించారు నమిత. 'ఆడవాళ్లే ఎందుకు బొట్టు పెట్టుకోవాలి? మహిళలే తాళి ఎందుకు ధరించాలి? పురుషులకు లేని రూల్స్ మహిళలకే ఎందుకు?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. అలాగే, భర్త దీర్ఘాయుష్షు కోసం మహిళలు వరలక్ష్మి వ్రతం చేసే విధానంపైనా నమిత రియాక్ట్ అయ్యారు. నా భర్త సురక్షితంగా దీర్ఘాయుష్షుతో ఉండాలని నేను ఉపవాసం ఉంటాను. కానీ, నా భార్య క్షేమం కోసం భర్త కనీసం ఏడాదిలో ఒక్క రోజైనా కేటాయించాలనే రూల్ ఉందా? సమాజం ఎందుకు అలాంటివి క్రియేట్ చేయలేదు. కట్టు, బొట్టూ విషయంలో అన్నీ రూల్స్ మహిళలకే ఎందుకు? మహిళలు తాళి ధరించాలని ఏ గ్రంథాల్లోనూ లేదు. ఇవన్నీ సమాజం సృష్టించనవే. ఎందులోనూ ఇలాంటి నిబంధనలు లేవు.' అంటూ చెప్పారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'సొంతం' సినిమాతో టాలీవుడ్?లోకి ఎంట్రీ ఇచ్చిన నమిత తనదైన అందం, నటనతో మంచి ఫేమ్ సంపాదించుకున్నారు. ఆ తర్వాత విక్టరీ వెంకటేశ్‌తో జెమినీ చేశారు. రవితేజ, బాలకృష్ణ, శ్రీకాంత్ వంటి స్టార్స్‌తో కలిసి నటించారు. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ మూవీస్ చేశారు. 2017లో పెళ్లి తర్వాత సినిమాలకు దూరమయ్యారు. చివరగా 2020లో మియా అనే తమిళ మూవీలో నటించారు. రీసెంట్‌గా సోషల్ మీడియాలో యాక్టివ్ అవుతున్నారు. మళ్లీ ఆమె మూవీస్‌లో నటిస్తారనే ప్రచారం సాగుతోంది. అయితే, దీనిపై నమిత అఫీషియల్‌గా రియాక్ట్ కాలేదు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434